# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 141 పేజీలు - 6 మంగళవారం 15 ఏప్రిల్ 2025


## బెంగాల్‌లో వక్ఫ్ నిరసనలు ఉద్ధృతం

**- దక్షిణ 24 పరగణాల జిల్లాలో ఆందోళనలు.. పోలీస్ వాహనాలకు నిప్పు**

**తొలి అక్షరం/కోల్‌కతా:** వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలు పశ్చిమ బెంగాల్‌లో విస్తరిస్తున్నాయి. ముర్షీదాబాద్‌లో హింసాత్మక నిరసనల తర్వాత తాజాగా దక్షిణ 24 పరగణాల జిల్లాకు విస్తరించాయి. భంగర్ లో ఇండియన్ సెక్యులర్ ఫ్రంట్(ఐఎస్ఎఫ్) మద్దతుదారులు పోలీసులతో ఘర్షణకు దిగారు. పోలీసు వాహనాలను తగులబెట్టారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారు. ఈ ఘటనలో పలువురు పోలీసులు గాయపడ్డారు. నిరసనకారులు హైవేపై బైఠాయించడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది.


## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

- వర్గీకరణ అమలు చేస్తూ ఉత్తర్వులు
- ఎన్నో ఏళ్ల పోరాటానికి చట్టబద్ధత వచ్చింది
- మంత్రులతో కలసి ఉత్తర్వులు ఇచ్చిన సిఎం రేవంత్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 14:** సామాజిక న్యాయం కోసం అందరికీ సమాన అవకాశాలను కల్పించాలన్న లక్ష్యంతో డా.బీఆర్ అంబేద్కర్ జయంతి నాడు ప్రజా ప్రభుత్వం ఎస్సీ ఉపకులాల వర్గీకరణ గెజిట్ నోటిఫికేషన్‌ను

వివరాలు 2లో



## పర్యావరణ ధ్వంసంలో కాంగ్రెస్ బిజీ

- మేం రక్షణకు పాటు పడుతుంటే...వారు ధ్వంసం చేస్తున్నారు
- హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని విమర్శలు
- అంబేడ్కర్‌ను కాంగ్రెస్ అడుగడుగునా అవమానించింది
- వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిన కాంగ్రెస్
- హిస్సార్ విమానాశ్రయం ప్రారంభంలో ప్రధాని మోడీ

**తొలి అక్షరం/చండీఘడ్,ఏప్రిల్ 14:** అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ప్రధాని మోదీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోదీ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన్ని

వివరాలు 2లో




## తెలుగు రాష్ట్రాల్లో రక్తమోడిన రోడ్లు

- వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి
- కడప జిల్లాలో ముగ్గురు.. జనగామ జిల్లాలో ముగ్గురు దుర్మరణం

**తొలి అక్షరం/జనగామ/కడప,ఏప్రిల్ 14:** తెలుగు రాష్ట్రాల్లో రోడ్లు రక్తమోడాయి. వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. వైఎస్ఆర్ కడప జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఒంటిమిట్ట నడింపల్లి వద్ద జీపు అతివేగంగా వచ్చి.. ఆర్టీసీ బస్సుతో పాటు పోలీస్ వాహనాన్ని ఢ కోట్టింది. ప్రమాదంలో జీపులో ఉన్న ముగ్గురు వ్యక్తులు ఘటన స్థలంలోనే మృతి

వివరాలు 2లో



## ధరణి స్థానంలో భూభారతి

- ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో అమలు
- జూన్ 2 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి
- సాంకేతిక సమస్యలు రాకుండా అధ్యయనం
- కొత్త పోర్టల్ ప్రారంభించిన సిఎం రేవంత్
- ధరణి ఓ పీడకల లాంటిదని సిఎం విమర్శలు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్14:** ధరణికి చెల్లుచీటీ పలికిన ప్రభుత్వం భూభారతి తసుకొచ్చింది. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శిల్పకళా వేదికగా సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'భూభారతి' పోర్టల్ ప్రారంభమైంది. తొలుత ఈ కార్యక్రమాన్ని మూడు మండలాల్లో అమలు చేయనున్నారు. జూన్ 2వ తేదీ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఈ పోర్టల్ అందుబాటులోకి రానుంది. ప్రజల నుంచి అవసరమైన సూచనలు

వివరాలు 2లో



## దొరలకు,భూస్వాములకు అనుకూలంగా ధరణి

- అందుకే దానిని బంగాళాఖాతంలో విసరేసాం
- ఇచ్చిన హామీ మేరకు భూభారతి పోర్టల్ తెచ్చాం
- అన్ని రాష్టాల్లో చట్టాలను అధ్యయనం చేసి రూపొందించాం
- రెవెన్యూశ్శాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్14:** గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ రైతులకు ప్రయోజనకరంగా లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దొరలకు, భూస్వాములకు అనుకూలంగా ధరణి పోర్టల్‌ను రూపొందించారని విమర్శించారు. 'భూ భారతి' పోర్టల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రైతులకు కంటి మీద నిద్రలేకుండా చేసే చట్టం చేసిందని ఆరోపించారు. ధరణి ఆరాచకాల ఫలితం అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించింది. ఇచ్చిన వాగ్దానం

వివరాలు 2లో

## పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేడ్కర్

- ఆయన ఆలోచనా విధానాలే దేశానికి శ్రీరామరక్ష
- అంబేడ్కర్ చూపిన మార్గంలోనే తెలంగాణ సాకారం
- దళితులకు అభయహస్తం ఎప్పుడిస్తారో చెప్పాలి
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్14:** కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆధునిక భారతావనికి పునాదులు వేశారని తెలిపారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని వెల్లడించారు. ఆయన వల్లనే తెలంగాణ కల సాకారమయ్యిందని అన్నారు. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టారన్నారు. దళితబంధు లాంటి పథకాన్ని అమలు చేసిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అన్నారు. అబద్ధపు ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, దళితులకు అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రూ.12 లక్షల కాదుకదా.. 12 రూపాయలు కూడా ఇవ్వరని

వివరాలు 2లో

## కంచె గచ్చిబౌలి భూముల వివాదం

- సుప్రీంలో ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్14:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలి భూములు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో కాక రేపుతున్న వేళ ఈ భూములపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సోమవారం అఫిడవిట్ దాఖలు చేసింది. ప్రధాని మోడీ కూడా తాజాగా విమర్శలుచేశారు. ఈ భూములపై ఏప్రిల్ 16వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వ భూమి లేనని ఆ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం క్లియర్ కట్‌గా స్పష్టం చేసింది. ఈ భూముల్లోనే సెంట్రల్ యూనివర్శిటీ–, మరికొన్ని ఇనిస్టిట్యూ ట్‌లు, బస్ స్టాండులు తదితర సౌకర్యాలు ఎన్నో వచ్చాయని సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం సోదాహరణగా వివరించింది. సుమారు 20 ఏళ్లకుపైగా 400 ఎకరాల స్థలం న్యాయ వివాదంలో ఉన్నందున అక్కడ చెట్లు– మొలిచి.. అటవీ ప్రాంతంగా మారిందని ఈ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం వివాదా స్పదం కావడంతో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమార్ గత రెండు రోజులుగా ఢిల్లీలోనే ఉండి. సీనియర్ న్యాయవాదలతో చర్చించి.. ఈ అఫిడవిట్‌ను సిద్దం చేశారు. సోమవారం దీనిని సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. మరోవైపు హైదరాబాద్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత జరిగింది. మరోవైపు ఉచిత పథకాల కారణంగా ప్రభుత్వ ఖజానాలో నిధులు

వివరాలు 2లో

## తెలంగాణలో ఇది చారిత్రాత్మకరోజు

- భూభారతి ప్రారంభంపై డిప్యూటి సిఎం భట్టి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్14:** అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 తెలంగాణకు చారిత్రాత్మకమైన రోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. భూభారతి పోర్టల్ ప్రారంభోత్సవంలో మాట్లాడిన భట్టి.. బాబా సాహెబ్ ఆలోచనలకు అనుగుణంగా భూభారతి తెచ్చామన్నారు. సామాన్య రైతులకు అర్థమయ్యేలా భూభారతి తీసుకొచ్చామన్నారు. గత బీఆర్ఎస్ సర్కార్ 24 లక్షల ఎకరాల హక్కులను కాలరాసిందని ఆరోపించారు భట్టి. ధరణి రైతుల పాలిటి శాపంగా మారింది. రైతుల ఆత్మగౌరవాన్ని ధరణితో తాకట్టు– పెట్టారు. ధరణి సమస్యలను ప్రస్తావించినా గత ప్రభుత్వం పట్టించుకోలె. ధరణితో ఎంతో మంది రైతులు కన్నీళ్లు పెట్టారుధరణిని బంగాళాఖాతంలో వేస్తామని ఆనాడే చెప్పినం.

వివరాలు 2లో


## అంబేడ్కర్‌కు ఘనంగా నివాళి

- పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్14:** భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రముఖులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, తదితరులు ఉన్నారు.



ఈ సందర్భంగా ట్యాంక్‌బండ్వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దళిత సంఘాలు, పలువురు నేతలు అంబేద్కర్‌కు నివాళి అర్పించారు.



## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేసింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి మంత్రివర్గ ఉపసంఘం జీవో తొలి కాపీని అందజేసింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి, ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అఖ్తర్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, పోరిక బలరాం నాయక్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో రక్తమోడిన రోడ్లు

(మొదటి పేజీ తరువాయి)

చెందారు. మూడు వాహనాలు ఢీ కొని ముగ్గురు అక్కడిక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. తిరుపతి వైపు నుంచి మితిమీరిన వేగంతో వచ్చిన స్కార్పియో వాహనం.. ఆర్టీసీ బస్సు, పోలీసు రక్షక వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో స్కార్పియోలో ఉన్న ముగ్గురు వ్యక్తులు అక్కడిక్కడే మృతి చెందారు. మృతులను నంద్యాల జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన వారిగా గుర్తించారు. పోలీసు వాహనంలో ఉన్న కానిస్టేబుల్ రఘునాథరెడ్డితోపాటు– డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వారిని కడప రిమ్స్‌కు తరలించి, చికిత్స అందిస్తున్నారు. స్కార్పియో వాహనం నుజ్జునుజ్జయింది. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. ఒంటిమిట్ట, రాజంపేటకు చెందిన పోలీసులు సంఘటన స్థలికి చేరుకొని ప్రమాదంపై ఆరా తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే తెలంగాణలోని జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు–చేసుకుంది. స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవాపూర్ శివారు జాతీయ రహదారిపై లారీని వెనక నుంచి కారు ఢీకొట్టింది. ప్రమాద ధాటికి కారు నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న వాహనదారులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు ప్రమాద స్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. హనుమకొండ నుంచి హైదరాబాద్ కియా కారు వెళుతున్నట్లు– పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు

## ప్రజావాణి సమస్యలు సత్వర పరిష్కారం

### - అధికారులకు సూచించిన సిఎం రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్14:** ప్రజావాణి పై సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2023 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు 117 సార్లు ప్రజావాణి నిర్వహించామని అధికారులు తెలిపారు. ప్రజావాణిలో 54,619 అర్జీలు ప్రజలు నమోదు చేసుకున్నారు. వీటిలో 68.4శాతం (37384) అర్జీలు పరిష్కారమయ్యాయి. ప్రజావాణి అర్జీలను పరిష్కరించేందుకు మరింత పారదర్శకమైన విధానాలు అమలు చేయాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. ప్రజావాణి డ్యాష్ బోర్డు యాక్సెస్ ను తనకు అందించాలని సీఎం కోరారు. లైవ్ యాక్సెస్ ఉండేలా ఏర్పాటు–చేయాలని అధికారులను ఆదేశించారు. అర్జీల వివరాలతో పాటు–.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల సమాచారాన్ని ఆన్ లైన్ లో ఉంచాలని సీఎం అధికారులను ఆదేశించారు.

## తెలంగాణలో ఇది చారిత్రాత్మకరోజు

(మొదటి పేజీ తరువాయి)

భూమి అంటే నమ్మకం, ఆత్మ గౌరవం. ప్రజలకు పనికొచ్చే చట్టం తెస్తామన్నాం..చెప్పినట్లు– చేశాం. హక్కులు కోల్పోయిన రైతులకు హక్కులు కల్పించేందుకు భూ భారతి తెచ్చాం. భూ భారతిని ప్రజలకు అంకితం చేస్తున్నం. పదేళ్లలో అసైన్ మెంట్ కమిటీలు లేవు. అసైన్ మెంట్ కమిటీ–ని పునురుద్ధరిస్తాం. ఏళ్లుగా సాగు చేసుకుంటు–న్న వారికి పట్టాలిస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వం అని ప్రజలు నమ్ముతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాల కోసం చట్టాలు తెస్తుంది కానీ పాలకుల కోసం కాదు. గత సర్కార్ హయాంలో తహసీల్దార్ పై పెట్రోల్ పోసి రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. భూమికి, రైతులకు విడదీయలేని బంధం ఉంది ఆ బంధం అలాగే ఉంచాలి.మొదటి సారి రైతులకు పట్టాలిచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని భట్టి అన్నారు.

## రౌడీషీటర్ దారుణ హత్య

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్14:** హైదరాబాద్ పాతబస్తీలో ఓ రౌడీషీటర్ దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని వ్యక్తులు అతడిని నడిరోడ్డుపై కత్తులతో పొడిచి హత్యచేశారు. ఫలక్‌నుమా రౌడీ షీటర్ మసీయుద్దీన్‌ను గుర్తు తెలియని వ్యక్తి హత్యచేశారు. ఆదివారం రాత్రి రెయిన్ బజార్‌లో అతనిపై కత్తులతో దాడిచేసి చంపేశారు. అయితే పాత కక్షల కారణంగా అతడి ప్రత్యర్థులే యుద్దీన్‌ను హత్యచేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కాగా, మసీయుద్దీన్‌కు మూడు రోజుల క్రితమే పెండ్లి అయినట్టు తెలుస్తున్నది.




## పర్యావరణ ధ్వంసంలో కాంగ్రెస్ బిజీ

(మొదటి పేజీ తరువాయి)

స్మరించుకున్నారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. తెలంగాణలో అటవీ సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం మనం ఎప్పటికీ మర్చిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. అంబేద్కర్ జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమానించిందని మండిపడ్డారు. రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసిందని ఆగ్రహించారు. వ్యవస్థ నుంచి ఆయన్ను దూరంగా ఉంచేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. అంబేద్కర్ మరణం తర్వాత, ఆయన జ్ఞాపకాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాసాహెబ్ సమానత్వం కోసం నిలబడ్డారని, కానీ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసిందని ఆరోపించారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం–2025ను వ్యతిరేకిస్తూ మత ఛాందసాన్ని పెంచి పోషిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చారని ప్రధాని మోదీ ఆరోపించారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల వర్గాలకు చేరాయో లేదో తెలుసుకునే విషయాన్ని సైతం కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారం పొందేందుకు రాజ్యాంగాన్ని ఓ ఆయుధంగా కాంగ్రెస్ మార్చిందని ధ్వజమెత్తారు. ఎమర్జెన్సీ సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి అప్పటి కాంగ్రెస్ ప్రధాని.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేశారని విమర్శించారు. రాజ్యాంగం గురించి హస్తం పార్టీ నేతలు పదేపదే మాట్లాడతారని, కానీ దాన్ని ఎప్పుడూ అమలు చేయలేదని చురకలు అంటించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ముస్లిం ఛాందసవాదులను బుజ్జగించడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసునని, కొత్త చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని రూల్స్‌ను మార్చేసిందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేముంటే పార్టీ అధ్యక్షుడి పదవి ముస్లింలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతం టిక్కెట్లు– వారికే ఇచ్చి, వారు గెలిచి ఉంటే తమ అభిప్రాయాలను వారు వ్యక్తం చేసి ఉండేవారు కాదా అని నిలదీశారు. రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదని అన్నారు. పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. కాగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. మరోవైపు వక్ఫ్ సవరణల చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది 14, 25, 26 ఆర్టికల్స్‌ను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ముస్లింలు దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన ఆందోళనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు అదుపుతప్పడంతో 110 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ధరణి స్థానంలో భూభారతి

(మొదటి పేజీ తరువాయి)

స్వీకరించి, తగిన మార్పులు చేయాలని ఇప్పటికే రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ప్రజల నుంచి వచ్చే స్పందన మేరకు ఈ పోర్టల్‌ను ఎప్పటికప్పుడు ఆధునీకరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్,మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, మంత్రులు ఉత్తమ్,పొంగులేటి, పొన్నం,జూపల్లి ,మేయర్ గద్వాల విజయలక్ష్మీ పలువురు నేతలు, రెవెన్యూ అధికారులు హాజరయ్యారు. పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాతుతూ.. ధరణి రాష్ట్ర రైతులకు ఒక పీడ కల లాంటిదని అభివర్ణించారు. ధరణి పోర్టల్‌తోనే తహసీల్దార్‌పై పెట్రోల్ పోసి హత్య చేసే పరిస్థితి తలెత్తిందన్నారు. గత 65 ఏండ్లుగా భూములకు సంబంధించిన వివరాలను రెవిన్యూ సిబ్బందే కాపాడారు.. కానీ గత బీఆర్ఎస్ పాలకులకు ధరణి వచ్చాకే రెవిన్యూ సిబ్బంది దొంగలుగా కనిపించారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ సిబ్బందిని దొంగలుగా చూపి వేలాది ఎకరాలను కొల్లగొట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన భూచట్టాలను ఉన్నఫళంగా తొలగించి.. ధరణి పోర్టల్ తీసుకొచ్చారని.. ధరణితో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. ధరణి స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి అన్ని వివరాలను పొందుపరిచిందని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని 69 లక్షల కుటుంబాలకు అంకితం చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో 100 ఏళ్లు భూముల కోసమే పోరాటం జరిగిందని.. నిజాంకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య పోరాటం చేశారని గుర్తు చేశారు. పాదయాత్ర సమయంలో రాష్ట్రంలోని భూసమస్యలు తెలుసుకున్నానని.. అప్పుడే ధరణి స్థానంలో కొత్త వ్యవస్థ తీసుకురావాలని నిర్ణయించుకున్నామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం వచ్చాక ధరణిని బంగళాఖాతంలో వేస్తామని అనాడే చెప్పాం.. చెప్పినట్లుగానే అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను తీసేసి దాని స్థానంలో భూభారతి తీసుకొచ్చామన్నారు. వివిధ రాష్ట్రాల్లో భూచట్టాలను పరిశీలించాకే భూభారతి చట్టం రూపొందించామని తెలిపారు. అన్ని వర్గాల నుంచి సలహాలు తీసుకున్నాకే దీనిని ప్రారంభించామన్నారు. పైలెట్ ప్రాజెక్ట్‌గా 4 మండలాలను తీసుకున్నామన్నారు. ప్రతీ గ్రామంలో రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించామన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే రెవెన్యూ సిబ్బంది ముఖ్యం. రెవెన్యూ సిబ్బందిని మా ప్రభుత్వం 100 శాతం నమ్ముతుందని పేర్కొన్నారు. తాము చేసే తప్పులకు రెవెన్యూ సిబ్బందిని బలి చేసే సంస్కృతికి మేం వ్యతిరేకమని స్పష్టం చేశారు. గత సీఎం కేసీఆర్ రెవెన్యూ శాఖను ఎలా దూషించారో చూశాం. ఎలుక దూరిందని ఇల్లు తగలబెట్టే వ్యవహారం చేశారు. కానీ రెవెన్యూ సిబ్బంది ఆత్మగౌరవమే మా ఆత్మగౌరవమని అన్నారు. 69 లక్షల మందికి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ శాఖ రెండు కళ్లలాంటివన్నారు. మనుషులకు ఆధార్ మాదిరిగా భూములకు భూదార్ అని అన్నారు. భూమి హద్దులు నిర్ణయించేంది రెవెన్యూ సిబ్బందేనని.. భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా రెవెన్యూ సిబ్బంది చూసుకోవాలని సూచించారు. రైతులు పిలిచి భోజనం పెట్టి మాట్లాడేలా రెవెన్యూ సిబ్బంది తీరు ఉండాలని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు ప్రతి మండలంలో పర్యటించాల్సిదేనన్నారు. ఇకపోతే ప్రయోగాత్మకంగా 3 మండలాల్లో ఈ పోర్టల్‌ను అమలు చేయనున్నారు. జూన్ 2 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రజల నుంచి అవసరమైన సూచనలు స్వీకరించి, తగు మార్పులు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే స్పందన మేరకు ఎప్పటికప్పుడు పోర్టల్‌ను అప్‌డేట్ చేయనున్నారు. 566 రైతువేదికలలో భూ భారతి పోర్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని లైవ్ టెలికాస్ట్ చేశారు. భూ భారతి అమలుకు పైలట్ ప్రాజెక్ట్ గా నల్గొండ జిల్లాలోని తిరుమలగిరి సాగర్, రంగారెడ్డి జిల్లాలోని కీసర, సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇన్నాళ్లు ధరణి పోర్టల్‌లో జరిగిన వ్యవసాయ భూముల అమ్మకాలు, కొనుగోళ్లు.. ఇకపై భూభారతి పోర్టల్‌లోనే జరగనున్నాయి. గతంలో ధరణి తీసుకొచ్చిన సమయంలో భూముల లావాదేవీలకు కొన్నిరోజుల పాటు ఆటంకం ఏర్పడగా, ఈసారి అలాంటి ఇబ్బందులేవీ లేకుండా ప్లాన్ చేశారు. ధరణిలో ఎలాంటి సేవలు అందాయో, ఇప్పుడు అవన్నీ భూభారతిలోనూ యథావిధిగా అందనున్నాయి. భూములకు సంబంధించి తాజా సమాచారం అలాగే ఉండనుంది. ఎలాంటి మార్పులు ఉండవు. అయితే రైతులకు అర్థమయ్యేలా ఇంతకుముందు ఉన్న 33 మాడ్యుల్స్‌ను ఆరుకు కుదించారు. యూజర్ ఫ్రెండ్లీగా వెబ్ పోర్టల్‌ను తీసుకురావడమే కాకుండా ఇతర టెక్నికల్ సమస్యలను తొలగించారు. భూభారతి చట్టాన్ని పోయినేడాది డిసెంబర్‌లో ప్రభుత్వం తీసుకొచ్చింది. దీన్ని అమలు చేసేందుకు అవసరమైన గైడ్‌లైన్స్ రెడీ చేసి, ఏప్రిల్ 14 నుంచి దశలవారీగా అమలు÷–లోకి తీసుకుని వచ్చింది. చట్టంలోని అన్ని అంశాలను ఒకేసారి అమలు చేస్తే మళ్లీ సమస్యలు వచ్చే అవకాశం ఉందని భావించిన ప్రభుత్వం.. ఒక్కొక్కటిగా అమలు చేయాలని నిర్ణయించింది. ఈ చట్టంలో మొత్తం 23 అంశాలు ఉన్నాయి. ప్రతి సెక్షన్ అత్యంత కీలకంగా ఉంది. ప్రతిదీ వెబ్ పోర్టల్‌కు లింక్ చేయాల్సి ఉంటుంది. దీంతో ముందుగా సులువుగా ఉన్న వాటన్నింటినీ అమలు చేయనున్నారు. ఆ తర్వాత టెక్నాలజీని జోడించి, ఒక్కోదాన్ని అమలు చేసుకుంటూ వెళ్లనున్నారు. ఇప్పుడైతే రాష్ట్రవ్యాప్తంగా పోర్టల్ అందుబాటు–లోకి వస్తుంది. ఇకపై అందులోనే భూముల కొనుగోళ్లు, అమ్మకాలు జరుగుతాయి.. అయితే భూభారతి చట్టం అమలు, పోర్టల్ నిర్వహణలో ఏమైనా ఇబ్బందులు వస్తున్నాయా? అనేది తెలుసుకునేందుకు మూడు మండలాల్లో అధ్యయనం చేయనున్నారు. ఇందుకోసం నల్గొండ జిల్లాలోని తిరుమలగిరి సాగర్ రంగారెడ్డి జిల్లాలోని కీసర, సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ మండలాల్లో వంద శాతం భూసమస్యలను పరిష్కరించే విధంగా ముందుకెళ్తున్నది. ఇంతకుముందు ధరణిలా కాకుండా రైతులు తమ భూమి వివరాలను తేలిగ్గా తెలుసుకునేలా భూభారతి పోర్టల్ రూపొందించారు.

## పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేడ్కర్

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతి థిగా హాజరైన కేటీ–ఆర్.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కొత్త రాష్ట్రాల ఏర్పాటు–కు అంబేద్కర్ ఆలోచ నలే కారణమన్నారు. ప్రజాస్వామ్యంలో మందబలంతో అవతలివారి గొంతు నొక్కేయడం ఉండకూడదని అందరితో కొట్లాడి కొత్త రాష్ట్రాల ఏర్పాటు–కు ఉన్న రాష్ట్రం అనుమతి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంటూ రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని పొందుపర్చా రన్నారు. మనం ఇప్పుడు తెలంగాణలో మాట్లాడుతున్నామంటే దానికి కారకుడు ఒకేఒక్కరు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదన్నారు.అంబేద్కర్‌ను కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమని, దళిత బిడ్డ కాబట్టి దళిత జాతికి మాత్రమే నాయకుడు అన్నట్టు–గా కొందరు ఆయనను తక్కువ చేసే ప్రయత్నం చేస్తారు. స్వాతంత్య్రం÷–ర కోసం మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, వారితోపాటు– కొట్లాడిన వేలాది లక్షలాది మంది ఎలాగైతే కీలకపాత్ర పోషించారో, స్వాతంత్ర్యానంతరం ఆధునిక భారతావనికి అంబేద్కర్ పునాది వేసిన అద్భుతమైన నాయకుడు అంబేద్కర్. దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు చిన్న చిన్న రాష్ట్రాలు ఉండేవి. ఎన్ని భాషలు, మతాలు, కులాలు, ఉపకులాలు, సంస్కృతులు ఉండేవి. నలుగురు కలిసిఉండటం కష్టం. ఇన్ని వైవిధ్యాలున్న ఈ దేశాన్ని శాశ్వతంగా సుదీర్ఘ కాలం కలిసిఉండాలంటే ఏం చేయాలని అంబేద్కర్, డాక్టర్ ఫజల్ అలీ వంటి మేధావులు ఆలోచించి భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆలోచన చేశారు. ఆ సమయంలోనే ఒక రాష్ట్రంలో ఒక భాష ఉండాలనేది మంచి ఆలోచనే, కానీ కచ్చితంగా ఒక భాషకు ఒక రాష్ట్రం ఉండాలనడం తప్పు. ఒక భాషకు నాలుగైదు రాష్ట్రాలు ఉండొచ్చు. పరిపాలనా సౌలభ్యం చిన్న రాష్ట్రాలు ఉంటే తప్పులేదని ఆలోచన చేసిన నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్. నాడు అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలనే మనం పాటిస్తున్నాం. 78 ఏండ్ల తర్వాత కూడా రాజ్యాంగమే మనలను కాపాడుతున్నది. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అన్నారు.అంబేద్కర్ నమ్మిన సిద్దాంతం బోధించు, సమీకరించు, పోరాడు అనే తత్వాన్ని అర్థం చేసుకుని, ఆచరణలో పెట్టిందే కేసీఆర్. డబుల్ బెడ్‌రూమ్ పథకం కింద ఎస్సీ ఎస్టీలకు రూ.6 లక్ష ఇస్తానని చెప్పిండు. బాబాసాహెబ్ జయంతి సందర్భంగా నీ రూ.6 లక్షల మాట ఏమైందని అడుగుతున్నా. ఖర్గే ఎక్కడున్నడు, రాహుల్ గాంధీ ఎక్కడున్నడు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో మీరు చెప్పిన కథలన్నీ ఏమైనయ్. ఎస్సీ, ఎస్టీలకు 28 శాతం ప్రభుత్వ కాంట్రాక్టుల్లో వాటా కలిపిస్తామని చెప్పారు.. ఇకెందుకు చేయలేదు రేవంత్ రెడ్డి?. అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పిన హామీ ఏమైంది?. ఎస్సీ, ఎస్టీలకు విద్యాజ్యోతిల పథకం కింద 10వ తరగతి పాస్ అయితే రూ.10 వేలు, ఇంటర్ పాస్ అయితే రూ.15 వేలు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ.25 వేలు, పీజీ చేస్తే లక్ష, పీహెచ్డీలు చేస్తే రూ.5 లక్షలు ఇస్తామన్నారు.. ఏమైందని నేడు అడుగుతున్నా. రేవంత్ రెడ్డి దళిత సమాజానికి, ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మోదీ ప్రభుత్వం పేదల వ్యతిరేక ప్రభుత్వం. పేదలకు రూ.2000 పెన్షన్ ఇస్తే, రుణమాఫీ చేస్తే, ఉచిత కరెంట్ ఇస్తే మోడీకి నచ్చదు కానీ రూ.16.50 లక్షల కోట్లు– పెద్ద పెద్ద కార్పొరేట్లకు మాఫీ చేస్తే మోదీకి నచ్చుతుంది. తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ పార్టీ తుఫాన్ వేగంతో అధికారంలోకి వస్తుందని కేటీఆర్ అన్నారు.

## దొరలకు,భూస్వాములకు అనుకూలంగా ధరణి

(మొదటి పేజీ తరువాయి)

మేరకు ప్రజలకు ఉపయోగపడే పోర్టల్ తెచ్చాం. ప్రజలు ఆమోదించని చట్టం కాబట్టే.. ధరణిని పక్కన పడేశాం. కలెక్టర్ దగ్గర ఉన్న అధికారాలను వికేంద్రీకరణ చేశాం. వివిధ రాష్ట్రాల్లోని భూచట్టాలన్నింటినీ అధ్యయనం చేసి.. ఉత్తమ చట్టం రూపొందించాం. హరీశ్‌రావు వంటి నేతల సూచనలు కూడా స్వీకరించాం. ముసాయిదాను మేధావులు, రైతుల ముందు పెట్టామని పొంగులేటి తెలిపారు. దొరల కోసం నాడు కేసీఆర్ ధరణి తెచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ధరణితో సామాన్యులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని చెప్పారు. ఆనాటి దొరలు తెచ్చిన చట్టం వారి స్వార్థం కోసం తెచ్చారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక ధరణిని బంగాళాఖాతంలో వేస్తామన్నం..వేశామన్నారు. ధరణితో కంటిమీద కుణుకులేకుండా చేశారన్నారు. కేసీఆర్ పేరుకు ధరణి చట్టం తెచ్చారు కానీ రూల్స్ లేవన్నారు. దొరకు తెల్లవారుజామున ఏ ఆలోచన వస్తే అదే రూల్ అని సెటైర్ వేశారు. వివీఆర్వో, వీఆర్ ఏలు చెప్పినట్టు– వినలేదని కేసీఆర్ అందరినీ తొలగించారు. భూభారతి చట్టంతో అధికారులు అహర్నిశలు కష్టపడ్డారు. కలెక్టర్ల దగ్గరున్న కొన్ని పవర్స్ ను కింది అధికారులకు ఇచ్చాం. పలు రాష్ట్రాల్లో ఉన్న భూచట్టాలను అధ్యయనం చేసి..చట్టాన్ని రూపొందించాం. 2020 చట్టం చేయకుముందు రైతులు సంతోషంగా ఉన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉన్న రైతుల కోసం కష్టపడ్డాం. నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్ గా అమలు చేస్తున్నాం. ఏప్రిల్ 17 నుంచి రెవెన్యూ అధికారులే మీ గ్రామాలకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారు. మే మొదటి వారంలో ప్రతి జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా చేస్తాం. జూన్ 2 తర్వాత ప్రతి మండలానికి రెవెన్యూ అధికారులు మీ గ్రామాలకే వస్తారు. భూములున్న ఆసాములు,రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ చట్టం రూపొందించే అవకాశం వచ్చినందుకు నా జన్మ ధన్యమైంది. అని పొంగులేటి అన్నారు.

## కంచె గచ్చిబౌలి భూముల వివాదం

(మొదటి పేజీ తరువాయి)

నిండుకొన్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలిలోని దాదాపు 400 ఎకరాలు వేలం పాట నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ స్థలంలో జేసీబీల సాయంతో చెట్లను సైతం నరికి వేయించింది. ఈ విషయం తెలిసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ– విద్యార్థులు ఆందోళనలు, ధర్నాలకు దిగారు. వీరి ఆందోళన తీవ్ర తరం చేయడంతో.. ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీ సైతం వారికి మద్దతు ప్రకటించాయి. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టును హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ– విద్యార్థులతో పాటు– ప్రతిపక్షాలు ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు స్పందించింది. కంచ గచ్చిబౌలిలో చెట్లు–నరకవద్దంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే ఈ వ్యవహారంలో అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇంకోవైపు ఈ భూములపై రేవంత్ రెడ్డి సర్కార్ ఓ లేఖ విడుదల చేసింది. 2003లో ఈ భూములను నాటి ఉమ్మడి ఆంధప్రదేశ్‌లోని ప్రభుత్వం ఐఎంజీ సంస్థకు విక్రయించిందని తెలిపింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని రద్దు చేసిందని స్పష్టం చేసింది. అంతేకాకుండా.. ఈ భూములు ప్రభుత్వానికి కేటాయించడంతో.. అందుకు ప్రతిగా ప్రభుత్వం మరో చోట వందలాది ఎకరాలను సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించిందని ఆ లేఖలో ప్రభుత్వం సోదాహరణగా వివరించిన సంగతి తెలిసిందే.

## అణగారిన వర్గాల కోసం పోరాడిన
# దార్శనికుడు అంబేద్కర్





### - రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి
### - టియూఎఫ్ఐడిసి కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్14:** అణగారిన వర్గాల కోసం జీవితకాలం పోరాడిన దార్శనికుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి అన్నారు.సోమవారం మాసబ్ ట్యాంక్ లోని టియూఎఫ్ఐడిసి స్థానిక కార్యాలయంలో ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటానికి రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి పులామాలు వేసి నివాళులర్పించారు. టియూ ఎఫ్ఐడిసి అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఫాల్గున్ కుమార్,రవి కిరణ్,చంద్రశేఖర్, పృధ్వీ,రమేష్,రాము,కార్యాలయ సిబ్బందిలు పాల్గొన్నారు.

## రాష్ట్ర చరిత్రలో భూభారతి చట్టం ఒక మైలురాయిగా నిలిచిపోతుంది



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు),ఏప్రిల్14:** తెలంగాణ రాష్ట్ర చరిత్రలో భూభారతి చట్టం ఒక మైలు రాయిగా నిలిచిపోతుందని రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి పోర్టల్ ఆవిష్కరణని హైదరాబాద్ లోని శిల్పకళావేదికలో సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి పాల్గొన్నారు.



## ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఏప్రిల్14:** రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మండల కేంద్రంతో పాటు, జయపురం,రామన్నగూడెం, పెద్దనా గారం గ్రామాలు,వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు.నర్సింహులపేటలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నర్సింహులపేట ఎస్ఐ మాలోత్ సురేష్ మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం,మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఎర్ర వెంకట్ రాం నర్సయ్య,గుండాల బిక్షం వివిధ రాజకీయ పార్టీ నాయకులు,ప్రజా సంఘాల నాయకులు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



# భారత జాతి గర్వించదగ్గ వ్యక్తి.. రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్



-అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరాడిన యోధుడు
-డాక్టర్ అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి కాదు...ఒక శక్తి
-అంబేద్కర్ యావత్ భారత జాతికి చెందిన నాయకుడు
- ఎన్ బీబీజేఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో- తొర్రూరు ప్రతినిధి (సాంబ), ఏప్రిల్14:** భారత జాతి గర్వించదగ్గ వ్యక్తి,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని నేషనల్ బేడ(బుడగ)జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు అన్నారు. సోమవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా



నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.... రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతిఒక్కరి పై ఉందని నొక్కి చెప్పారు.డాక్టర్ అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి కాదని ఒక శక్తి అని కొనియాడరు.అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరాడిన యోధుడు అని అన్నారు.సమాజంలో నెలకొన్న కుల వివక్షను రూపుమాపడానికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిది అని అన్నారు.నేటికీ మన సమాజంలో కొన్ని వివక్షలు కొనసాగుతూనే ఉన్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు.యువత అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలనీ విద్య ద్వారానే మనం ఉన్నత స్థానాలకు చేరుకోగలమని పస్తం సైదులు తెలిపారు.కాబట్టి ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలన్నారు.అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదనీ ఆయన యావత్ భారత జాతికి చెందిన నాయకుడనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో నేషనల్ బేడ (బుడగ) జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం కార్యకర్తలు నేషనల్ ఉపాధ్యక్షుడు కిన్నెర చిన్న గురవయ్య, మహబూబాద్ జిల్లా సెక్రెటరీ సిరిగిరి లక్ష్మణ్,మహారాష్ట్ర పూణే జిల్లా యూత్ అధ్యక్షుడు టేకు సమ్మయ్య, తొర్రూర్ 7 వార్డు కన్వీనర్ అల్లం వెంకన్న, వరంగల్ ఉమ్మడి జిల్లా సలహాదారుడు కొండపల్లి నాగమల్లు,తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని నిరంతరం నడిపిస్తున్న మహాశక్తి అంబేద్కర్

### • రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్14:** సమాజాన్ని నిరంతరం నడిపిస్తున్న మహాశక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత,న్యాయవాది,ఆర్థిక శాస్త్రవేత్త, సంఘ సంస్కర్త, అధ్యాపకుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని పలు చోట్ల అంబేద్కర్ విగ్రహానికి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ... ప్రపంచ దేశాల్లో కూడా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలని అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఇలాంటి తరుణంలో మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జిల్లెలగూడా, బాలాపూర్,మీర్పేట్ వద్ద జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది అని తెలిపారు.అంతేకాకుండా ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడవుతాడు అనేదానికి అంబేద్కర్ నిదర్శనం అని తెలిపారు.ఆయన







ఆశయాలకి మరణం లేదని ఇప్పుడు ప్రతి నోటా వినిపిస్తున్న మాట అంబేద్కర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే కృష్ణారెడ్డి,రంగారెడ్డి జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ తీగల అనిత రెడ్డి,గొర్టే యాదయ్య,మాజీ ఎంపీటీసీ దశరథ, మాజీ సర్పంచ్ పండు గౌడ్,వెంకటేష్ గౌడ్,చల్లా బాల్ రెడ్డి,కృష్ణ,సురేందర్ రెడ్డి,మహిళా నాయకులు గంగమ్మ, సుగుణ,మీర్పేట్ కార్పొరేషన్ మహిళ అధ్యక్షులు పద్మ, అరుణ,శేఖర్ రెడ్డి,పరుశు రాం,సైదులు,ఆల శ్రీనివాస్ రెడ్డి,సుభాష్ రెడ్డి,మురళి గౌడ్,ఐతరాజు,భాస్కర్, సిద్దేశ్వర చారి,డివిజన్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఉగాది ఆదర్శ దంపతులు, విశిష్ట సేవా పురస్కారాల ప్రధానం కార్యక్రమం

### - యునెస్కోకు అనుబంధంగా పనిచేస్తున్న యునెస్కో క్లబ్ ఆఫ్ గుంటూరు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్14:** ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ యునేస్కో క్లబ్ ఆఫ్ గుంటూరు,కోఆర్డినేటర్ సౌత్ ఇండియా యునెస్కో క్లబ్స్ రామనాథం పరమేశ్వరరావు ఆధ్వర్యంలో హైదరాబాదులో గన్ ఫౌండ్రీ లోని ప్రభాస్ టవర్స్ లో యునెస్కో క్లబ్ ఆఫ్ (గుంటూరు) వారు నిర్వహించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకల సందర్భంగా ఉగాది ఆదర్శ దంపతులు పురస్కారాలు,ఉగాది విశిష్ట సేవా పురస్కారాలను ఘనంగా సన్మానించి అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పరికిపండ్ల నరహరి ఐఏఎస్ (ప్రిన్సిపల్ సెక్రటరీ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ మధ్యప్రదేశ్) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.భారత యునేస్కో క్లబ్ జాతీయ ప్రధాన కార్యదర్శి యోగేష్ కుల శ్రేష్ట, భారత శరీర అవయవ దాతల సంఘం అధ్యక్షురాలు గూడూరు సీతా మహాలక్ష్మి, ఏఐ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర నాయకులు బడిగంచల చంద్రమౌళి అతిథులుగా పాల్గొన్నారు.సమాజంలో నిస్వార్థంగా విశిష్ట సేవలను అందించిన వారిని గుర్తించి యునెస్కో వారు తగిన విధంగా సన్మానించడం వారిని మరింత ప్రోత్సహించినట్లయి ఉత్సాహంతో మరింతగా సేవలు చేస్తారన్నారు.పురస్కార గ్రహీతలందరినీ అభినందించారు ఘనంగా సన్మానించారు.

# ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు)ఏప్రిల్14:** బడుగు, బలహీన, దళిత, పీడిత వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత మేధావి, ప్రపంచ మేధావి, అన్ని వర్గాల అభివృద్ధి కోసం పోరాడిన మహనీయుడు కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త భారతరత్న డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వివిధ దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జయంతి ఉత్సవాలను జరిపించడం జరిగినది.అందులో భాగంగా వివిధ సంఘాల నాయకులు,కుల సంఘాల నాయకులను, విద్యావంతులను మేధావులను, ఇంటలెక్చువల్ మెంబర్స్ ను ఆహ్వానించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్,ఎస్పీ, అంబేద్కర్ ఐడియాలజీ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానములను కొనియాడుతూ ఆయన సూచించిన సూచనలను గుర్తు చేసుకుంటూ మాట్లాడడం జరిగింది.బేడ బుడగ జంగాల సంగారెడ్డి జిల్లా తరఫున న్యాయవాది, అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర బడబడజంగాల ఎస్సి ఫెడరేషన్ చిత్తారి అనంతయ్య,చిత్తారి గురుపాదం, ఉమ్మడి మెదక్ జిల్లా సలహాదారు, చిత్తారి ఆనంద్ అధ్యక్షులు, జనరల్ సెక్రెటరీ కప్పరి లక్ష్మణ్ కుమార్, యాదయ్య సలహాదారు, ఆర్గనైజింగ్ కార్యదర్శి గడ్డం రాందాస్, సదుల సత్యం, కప్పరి కార్తికు వివిధ సంఘాల నాయకులు హాజరైయ్యారు. అందులో భాగంగా మహాత్మ భారతరత్న భీమ్రావు అంబేద్కర్ చూపిన బాటలో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని విద్య ద్వారా సమాజంలో మార్పు సాధ్యమని నమ్మి సమాజ మార్పునకు మార్గదర్శ కుడు అయినా అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనను కొనియాడారు.రాజ్యాధికారం దిశగా అడుగులు వేసి బీసీలు, సంచార జాతులు, ఎస్సీ ఎస్టీలు, మైనార్టీలు ఇతర కులాలను కలుపుకొని రాజ్య అధికారం చేపట్టాలని కోరడం జరిగింది.



## హామీల అమలులో ప్రభుత్వం విఫలం

- రజతోత్సవ సభను విజయవంతం చేయాలి
- డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఏప్రిల్14:** హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కల్యాణ మండపంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మొదటగా అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈనెల 27వ తేదీన జరగబోయే బిర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు కార్యర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.అంతులేని హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మైదం దేవేందర్,మాజీ వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్,సీనియర్ నాయకులు నెలకుర్తి సత్తిరెడ్డి,నెలకుర్తి నరసింహారెడ్డి,పట్టణ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్,ఎండి ఖాజామియా వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత దళిత జాతి ముద్దుబిడ్డ పేద ప్రజల ఆత్మబంధువు, ప్రపంచ జ్ఞాన సంపన్నుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ, జయంతి వేడుకలు అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు ఈదునూరి యాకుబ్,అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెక్కొండ ఎస్సై మహేందర్, నెక్కొండ ఎంపీడీవో విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించి, అంబేద్కర్ యువజన సంఘం నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఈదునూరి వెంకటేశ్వర్లు,కొంగర సూర్యారావు, ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఈదునూరి వెంకన్న, కొమ్ము కార్తీక్,వివిధ పార్టీల నాయకులు పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కో కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్, కొమ్ము రమేష్ యాదవ్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,మాజీ ఉపసర్పంచ్ దేవన బోయిన వీరభద్రం,బిజెపి మండల అధ్యక్షులు నాయిని అశోక్, గౌడ సంఘం అధ్యక్షులు కక్కర్ల నాగయ్య, మైనార్టీ సంఘం నాయకులు షబీర్ అలీ, రజక సంఘం నాయకులు రామారపు వీరస్వామి,మురుకుంట్ల వెంకన్న,యాదవ సంఘం నాయకులు బొమ్మెర రమేష్ యాదవ్,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతి

- నివాళులర్పించిన నెక్కొండ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు నాయిని అనూష- అశోక్ కుమార్



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 14:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణంలో బాబాసాహెబ్ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ 134వ, జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు నాయిని అనూష- అశోక్ సీనియర్ నాయకులు దామచర్ల రామారావు, శ్రీరంగం శ్రీనివాస్, తాళ్లూరి లక్ష్మయ్య,సింగారపు సురేష్, గడ్డల సతీష్, శ్రీరంగం సంపత్,లౌడియా శ్రీనివాస్, చంద్రుగొండ అశోక్,వీరస్వామి,దొనికి అశోక్,కుడికాల సుధీర్,సంతోష్, చిన్నకొర్పోల్ బిజెపి పార్టీ నాయకులు కొయ్యడ అనిల్ కుమార్,ఇండ్ల ఏకాంబరం, కొయ్యడ అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి నూతన రాష్ట్ర కమిటీకి ఎన్నికైన నాయకులకి సన్మానం



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 14:** బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తూర్పాటి వెంకటేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర బీబీజే కమిటీకి ఎన్నికైన కళ్ళం శ్రీనివాస్,వానరసి యాదయ్య, కళ్ళం ఉషయ్య,సదుల బాలకృష్ణ లను సన్మానించడం జరిగింది.ఇందులో భాగంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్ళం శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడతో రాష్ట్రంలోని ఎస్సీ వర్గీకరణ జరిగింది. అందులో గ్రూప్ 1.లో బీబీజే కులాన్ని చేర్చి 1శాతం ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వనికి కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ డివిజన్ నాయకులు తూర్పాటి దశరథ, వనరాశి స్వామి, లింగం మల్లేష్ నారాయణ, ప్రభాకర్,రాజేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సమక్షంలో జన్మదిన వేడుకలు

- మండల మాజీ యూత్ అధ్యక్షుడు బండి రమేష్ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/నర్సింహులపేట, ఏప్రిల్14:** నర్సింహులపేట మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల యూత్ అధ్యక్షుడు బండి రమేష్ జన్మదిన వేడుకలను డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ సమక్షంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్,గ్రామ మాజీ సర్పంచ్ బండ బిక్షం రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ కర్ల నాగన్న,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ లు మిర్యాల వెంకన్న,బొల్లం రమేష్,సంకపెల్లి నరసింహారెడ్డి,అలువాల నవీన్,మారపంగు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని సన్మానించిన మిత్ర బృందం

- ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి ఇటీవల ఉపాధ్యాయ ఎన్నికల్లో ఎమ్మెల్సీగా గెలుపొందిన,పిఆర్టియు నాయకులు ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో తన చిన్ననాటి మిత్రులు పరిచయస్తులను ఇంటికి వెళ్లి కలిశారు. అందులో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న టైపిస్టు పుట్టపాక అరుణ ను తన ఇంటికి వెళ్లి కలిశారు .ఈ సందర్భంగా అరుణ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డిని శాలువా కప్పి, పూల గుచ్ఛం అందించి సన్మానించారు. శ్రీపాల్ రెడ్డి వెంట తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి పిఆర్ఓ గట్టిక విజయ్ కుమార్, పత్రికా విలేకరులు గిరగాని శ్రీనివాస్ (ఆంధ్రజ్యోతి) గన్ను కృష్ణ (జనం సాక్షి), మూసిన మాధవ్, పి ఆర్ టి యు నెక్కొండ నాయకులు రాపోలు యాకయ్య, యాకుబ్ రెడ్డి ,శ్రీధర్ రెడ్డి, నరసింహారెడ్డి, పుట్టపాక యాదగిరి, తదితరులు ఉన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవించేందుకే మనిషి తినాలి

- సమాజ సంక్షేమానికై జీవించాలి
- నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతినీ పురస్కరించుకొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బక్కిఅశోక్, ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ మాట్లాడుతూ ప్రపంచలోని జ్ఞానాన్ని తనదైన దృష్టితో అర్థం చేసుకొని దాన్ని భారత సమాజ తీరుకు అన్వయించి, లోతుగా పరిశోధించి, తనకంటూ ఒక ప్రత్యేక పరిచయం అవసరం లేకుండా చేసుకున్న గొప్ప వ్యక్తి అంబేద్కర్. ఆయన జీవితం, పోరాటం, రచనలు అన్ని సందేశాత్మకం. సమాజ శ్రేయస్సు, అట్టడుగు వర్గాల ప్రయోజనం కోసం చేసిన ఏ ఆలోచనలైనా, ఏదో ఒక రోజు ఈ ప్రపంచం గుర్తించక తప్పదనీ 'పెట్టుబడి' ( దస్ క్యాపిటల్ ) రాసిన కారల్ మార్క్స్, అభ్యుదయ సాహిత్యం రాసిన 'గురజాడ' లను గుర్తించినట్లుగానే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వ్యక్తిత్వానికి సమకాలీన దేశ రాజకీయాల్లో నేడు చాలా ప్రాధాన్యత వచ్చింది. కానీ ఒక జాతి ప్రయోజనానికి చేసిన మౌలిక ఆలోచనలను తమ అవసరాలకు అనుగుణంగా కుదించి, వక్రీకరించి తమ రాజకీయ, సామాజిక ఎదుగుదలకు మాత్రమే వాడుకుంటున్నవారు ఎంతోమంది. నిచ్చెనమెట్ల వంటి మన సమాజాన్ని వారధిలాగా తయారుచేయడానికి ప్రత్యామ్నాయమైన రిజర్వేషన్స్, కుల మతాల పేరుతో రాజ్యాంగం మీద జరుగుతున్న దాడిని ఎదుర్కోవడానికి అంబేద్కర్ సూచించిన మార్గాలపై ఒక స్పష్టమైన అవగాహన ఉండటం. నేటి పరిస్థితుల్లో మనందరికీ అవసరం. కెనడా లోని 'బుర్నాభి' నగరం ఏప్రిల్ 14 రోజును "డా. అంబేద్కర్ డే అఫ్ ఈక్వాలిటీ" గా గుర్తించడం అనేది అయన గొప్పతనాన్ని, 'సమానత్వాన్ని' మనమే కాకుండా ప్రపంచ దేశాలన్ని గుర్తిస్తున్నాయని చెప్పడానికి ఒక గొప్ప తార్కాణం. ఇలాంటి పరిస్థితుల్లో మనమందరం అంబేద్కర్ విగ్రహాల వైపు నుంచి అయన ఆలోచనల వైపు మన ప్రయాణాన్ని సాగించాలనీ అన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను ప్రకాష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,ఈదునూరి ప్రభాకర్, షబ్బీర్, ఆవులశ్రీనివాస్ లావుద్య తిరుమల్, మహ్మద్ అఫ్జల్, కొత్తకొండ గణేష్,కక్కెర్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తుంది ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 14:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ షాద్ నగర్ ముఖ్య కూడలిలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని కాంగ్రెస్ ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. అన్నగారిన వర్గాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఒక దిక్సూచి అన్నారు.





## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ ఘనంగా డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**తొలి అక్షరం/నర్సంపేట ఏప్రిల్ 14:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట్ (స్వయం ప్రతిపత్తి)కళాశాలలో పొలిటికల్ సైన్స్ మరియు డా. బిఆర్ అంబేద్కర్ లెర్నర్ సపోర్ట్ సెంటర్ ఆధ్వర్యం లో ప్రిన్సిపాల్ ప్రొపెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన బాబాసాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్135 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాబాసాహెబ్ డా.బీఆర్ అంబేద్కర్ చిత్ర పటానీకి పూలమాలతో ఘనంగా సత్కరించుకున్నారు. రాజనీతి శాస్త్రం విభాగం హెడ్ ఎస్.కమలాకర్, డా. బీఆర్ అంబేద్కర్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్, డా.పూర్ణచందర్, వైస్.ప్రిన్సిపాల్, డా.బి.సత్యానారా యణ, అకాడమిక్, కోఆర్డినేటర్డా. కే.సత్యనారాయణ, ఎంఎంకే రహీముద్దీన్, స్టాఫ్ సెక్రటరీడా.ఎం.సోమయ్య, డా.రాంబాబు, డా. సంధ్య,డా. రాజీరు,డా.భద్రు, శ్రజిత,డా.గాయత్రి, నరేష్ శివ పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా శాశ్వత అన్నదానం

**- అన్నదాత తాటిపల్లి సురేఖ - శివకుమార్**



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 14:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా శాశ్వత అన్నదాన దాత తాటిపెల్లి సురేఖ, శివకుమార్, దంపతులు ఏర్పాటు చేసినటువంటి అన్నదాన కార్యక్రమంలో,పాల్గొన్న మారం రాము , కొమ్ము రమేష్ యాదవ్ , ఈ కార్యక్రమంలో సంగని సూరయ్య, జాటోత్ రమేష్ నాయక్, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, బోల్లెబోయిన వీరస్వామి, ఈదునూరి యాకయ్య, కొంగర సూర్యారావు, ఈదునూరి వెంకన్న, ఈదునూరి యాకుబ్, కందిక చెన్నకేశవులు, దేవనబోయిన భద్రయ్య, జంపాల కేదారి, గడ్డం రమేష్, ఈదునూరి రాఘవులు, మాతంగి రాజు, చెరుకు లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు ఆదర్శప్రాయుడు బిఆర్.అంబేద్కర్

**- న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ - అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన న్యూ పవర్ కుంగ్ ఫు విద్యార్థులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 14:** నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని,ఆయన యావత్ ప్రపంచానికి ఆదర్శనీయం అని షాద్ నగర్ పట్టణ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ అభివర్ణించారు. భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఫరూక్ నగర్ గోల్డెన్ పార్క్ ముందర ఉన్న అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ..నవభారత నిర్మాణంలో డా. బి.ఆర్.అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైందన్నారు.ఈ కార్యక్రమంలో న్యూ పవర్ కుంగ్ ఫు విద్యార్థులు పాల్గొన్నారు.

## రెమిడియం లైఫ్ కేర్ విస్తరణకు రైట్స్ ఇష్యూ

**తొలి అక్షరం/హైదరాబాద్, ఏప్రిల్ 14 :** ఫార్మాస్యూటికల్ ఇంటర్మీడియెట్స్, స్పెషాలిటీ కెమికల్స్ తయారీ సంస్థ రెమెడియం లైఫ్ కేర్ లిమిటెడ్ ప్రతిపాదిత రైట్స్ ఇష్యూకు బాంబే స్టాక్ ఎక్సేంజ్(బీఎస్ఈ) నుంచి ఆమోదం లభించిందని రెమిడియం లైఫ్ కేర్ లిమిటెడ్ హోల్ టైమ్ డైరెక్టర్ ఆదర్శ్ ముంజాల్ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాటాదారుల నుంచి వృద్ధి మూలధనాన్ని సమీకరించడానికి, దాని ఆర్థిక పునాదిని మరింత బలోపేతం చేయడానికి, తయారీ విస్తరణ, ఉత్పత్తి అభివృద్ధి, ప్రపంచ మార్కెట్ వ్యాప్తితో సహా దాని వ్యూహాత్మక కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి ఈ ఆమోదం మార్గం సుగమం చేస్తుందన్నారు.

## లిబాస్ స్టోర్ ప్రారంభించిన బాలివుడ్ సింగర్ అకాశ




**తొలి అక్షరం/హైదరాబాద్, ఏప్రిల్ 14 :** దేశంలోని ప్రముఖ అల్ట్రాఫాస్ట్ ఫ్యాషన్ బ్రాండ్లలో ఒకటైన లిబాస్ తన తాజా ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను నగరంలోని శరత్ సిటీ క్యాపిటల్ మాల్ వద్ద ప్రముఖ బాలీవుడ్ సింగింగ్ అకాశ చేతుల మీదుగా ప్రారంభించినట్లు లిబాస్ వ్యవస్థాపకుడు, సీఈఓ సిద్ధాంత్ కేశ్వానీ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ కొత్త స్టోర్ లిబాస్ విస్తృత స్థాయి ఫ్యాషన్ పోర్ట్ ఫోలియోను ఒకే గొడుగు కిందకు తెస్తుందన్నారు. ఇది ఆధునిక భారతీయ మహిళలకు ప్రీమియం షాపింగ్ అనుభవాన్ని అందిస్తుందన్నారు.

## ఉగాది విశిష్టసేవ పురస్కారాలు-25 ప్రదానం



**తొలి అక్షరం/హైదరాబాద్, ఏప్రిల్ 14 :** శ్రీ విశ్వవాసునామ సంవత్సర ఉగాది వేడుకలు ఉగాది ఆదర్శ దంపతుల పురస్కారాలు, ఉగాది విశిష్ట సేవా పురస్కారాలను యునెస్కో క్లబ్ ఆఫ్ గుంటూర్ ఆధ్వర్యంలో రామనాదం పరమేశ్వరరావు అధ్యక్షతన అబిడ్స్ గన్ ఫౌండ్రీలోని ఎస్.బి.ఐ బిల్డింగ్ లోని మీటింగ్ హాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ మధ్యప్రదేశ్, పరికిపండ్ల నరహరి ఐఏఎస్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఉగాది విశిష్ట పురస్కారం-25ను వికాస్ భారతి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ కె.రాజగోపాల్ రెడ్డిని సన్మానించి అందజేశారు. భారత యూనిస్కో క్లబ్ జాతీయ ప్రధాన కార్యదర్శి యోగేష్ కుల శ్రేష్ట, భారత శరీర అవయవ దాతల సంఘం అధ్యక్షురాలు సీతామాలక్ష్మి, టీసీసీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఓయూ రిటైర్డ్ అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ డా.ఆనంద్ వందన సమర్పణ చేశారు. సూర్య రాంగోపాల్ రెడ్డిని ఆరెకటిక సంఘం నాయకుడు సూర్య వంశీ ఘనంగా సన్మానించారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుక

**- నివాళులర్పించిన మాజీమంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**

**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి, బోడుప్పల్, ఏప్రిల్ 14:** రాజ్యాంగ నిర్మాత భారత రత్న డా బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం లో పాల్గొని వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త చక్రపాణి గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**• వేపకుచ్చ తండాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు • ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి రాథోడ్ ఆకాష్ నాయక్ • నివాళులర్పించిన విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ నాయకులు**



**తొలి అక్షరం/జిల్లేడ్ చౌదరిగూడ , ఏప్రిల్ 14:** భారతదేశ గొప్ప సామాజిక సంస్కర్త, రాజనీతజ్ఞుడు, ఆర్థిక వేత, భారత రాజ్యాంగ నిర్మాత, స్వతంత్ర భారతదేశపు తొలి చట్ట మంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన జీవన విధానం నేటితరం నాయకులకు ఆదర్శనీయమని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి రాథోడ్ ఆకాష్ నాయక్ అన్నారు.జిల్లేడ్ చౌదరిగూడ మండలం చింతకుంట గ్రామపంచాయతీ వేపకుచ్చతాండాలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా పురస్కరించుకొని అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్)ఆధ్వర్యంలో చింతకుంట తాండా గ్రామపంచాయతీ వేపకుచ్చ తండాలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు.మధ్యప్రదేశ్ లోని మౌ అనే గ్రామంలో సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయన కొలంబియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించి దేశ రాజ్యాంగాన్ని లిఖించే స్థాయికి ఎదిగారని చెప్పారు.శిక్షణ పొందండి- సంఘటితం కండి, మనమందరం సమానమే- సమాన హక్కులు ఉండాలి అనే నినాదాలతో దళిత బహుజన జాతిని జాగృతం చేసి, అన్ని రంగాలలో రాణించే విధంగా చైతన్య పరిచారని అభిప్రాయ పడ్డారు.ఆయన రచించిన రాజ్యాంగమే దేశానికి దిక్సూచి అయిందని, రాజ్యాంగ ఫలాలను దళిత బహుజనులు అనుభవించినప్పుడే ఆయన ఆశయ సాధనకు నిజమైన ఫలితం దక్కుతుందని అన్నారు. ఆయన అనుసరించిన విధానం, ఎదిగిన తీరు మనందరికీ ఆదర్శనీయమని, అన్ని వర్గాల ప్రజలు ఆయన సూచించిన మార్గంలో పయనించాలని ఆకాంక్షించారు. సంతోష్ నాయక్, శ్రీను నాయక్, రాహుల్, అర్పిత, నికిత,మంజుల, ఆరోయి, తదితరులు విద్యార్థి విద్యార్థులు నాయకులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**• దేశంలో మొదటిసారి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీది • రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది: ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్**



**తొలి అక్షరం/నర్సింహులపేట ఏప్రిల్ 14:** కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ రామచంద్రనాయక అన్నారు. సోమవారం మండలంలోని పెద్దనాగరం స్టేజ్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆరుగాలం రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుక వచ్చి మద్దత్తు ధర పొందాలని అన్నారు. రైతులు వరి ధాన్యాన్ని 17 శాతం తేమ తో కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని, దళారీలకు విక్రయించి మోసాలకు గురికావద్దని ఆయన సూచించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్, వైస్ చైర్మన్ సంజీవరెడ్డి, ఏవో వినయ్ కుమార్, ఏఈఓ శరత్, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమేష్, మండల నాయకులు రామకృష్ణ, బొబ్బ అశోక్ రెడ్డి, సీతారాం నాయక్, మండల యూత్ అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు తోట సురేష్, చిర్ర సతీష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు దాశ్రు నాయక్, చల్ల మధుకర్ రెడ్డి..నాయకులు సప్పిడి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాకయ్య, వాస్ నాయక్,రఫీ . మాజీ ఉపసర్పంచ్ అనిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్ నాయక్, బాణాల ప్రవీణ్, నరేష్ మండల యూత్ అధ్యక్షులు శ్రీకాంత్. మండల ప్రధాన కార్యదర్శి రమేష్.వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**తొలి అక్షరం/పెద్దవంగర ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల దండ వేసి నివార్ల అర్పించారు. ఈ కార్యక్రమంలో, గ్రామ పంచాయతీ కార్యదర్శి పరమేష్. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దంతలపెల్లి ఉపేందర్. మాజీ ఎంపీటీసీ రవి. సీనియర్ నాయకులు బండారి వెంకన్న,మాలే మోహన్ రావు, బొల్లు వెంకన్న, శివరాత్రి సంపత్, కుమ్మరి రామ్మూర్తి, పాకా అనిల్. ఎర్రగొర్ల రమేష్, దంతాలపల్లి యాకన్న, నవీన్ , గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బొల్లు ఊశయ్యమాజీ ఉపసర్పంచ్, మొర్రిగాడుదుల శ్రీనివాస్, కేశ బోయిన మల్లయ్య, సతీష్, పాలకుర్తి నియోజకవర్గం వికలాంగుల సంఘ అధ్యక్షులు శివరాత్రి సుగుణమ్మ, మహిళా అధ్యక్షులు కేశ బోయిన మాధవి, సోమారపు పరుశురాములు.కిరణ్, వంగాల యాకయ్య, గంగాధారి మురళి,పల్లె గణేష్, దంతాలపల్లి హనుమంతు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

**• జయంతి అంటే పాలతో ఫోటోలు కడగడం కాదు ఆయన ఆశయాలు ముందుకు తీసుకుపోవడం...**

**• ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్...**

**• అణగారిన వర్గాల ఆశజ్యోతి పేదల పక్షణ నిలబడిన మహోన్నత మైన నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 14:** మనుషుల్ని మనుషులుగా చూడని ఈ దేశంలో మనుషులంతా సమానమే అని తాను రచించిన రాజ్యాంగం ద్వారా నిరూపించడం జరిగింది... ఓటు అనే ఆయుధన్ని అందరి చేతులో పెట్టడంతో ప్రతి పేదవాని దగ్గరికి ప్రజానాయకుడు వేళల్సి వస్తుంది అది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే.... కాబట్టి ఈ రోజు హా మహాత్ముడి పుట్టినరోజు కావడం విశేషం... అంబేద్కర్ ని ఈ ఒక్క రోజే కాకుండా ప్రతి విషయంలోనూ ఆదర్శంగా తీసుకోవాలి అని వారు అన్నారు... పేద ప్రజల కోసం తన కుటుంబాన్ని సైతం లెక్క చేయకుండా పోరాడిన మహా వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంబెద్కర్.. అలాంటి వ్యక్తిని ఈ రోజు పాలకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసలు రాజ్యాంగం రాలేదు అని అంటున్నారు.. ఆయన రాసిన రాజ్యాంగం వాళ్ళ పదవులు అనుభవిస్తున్న ఈ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని విమర్శించడం సిగ్గుచేటు... కాబట్టి ఎప్పటికైనా నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై విమర్శలు చేయడం ఆపేసి ఆయన ఆశయాలు ముందుకి తీసుకుపోవాలి అన్ని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి శివశంకర్, అశోక్, భగత్ సింగ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## డా.బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**• పూలమాల వేసి నివార్ల అర్పించిన**

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య**



**తొలి అక్షరం/పెద్దవంగర ఏప్రిల్ 14:** మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డు దగ్గర ఉన్న స్థానిక అంబేద్కర్ విగ్రహానికి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళు అర్పించి ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పండ్లు, స్వీట్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు చిలుక సంజీవ, రాంపాక నారాయణ,గద్దల వెంకన్న, చిలుక బిక్షపతి, చిలుక సిద్దు, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రాంచంద్రయ్య శర్మ, మండల నాయకులు శ్రీరామ్ సుదీర్, మండల బి ఆర్ ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు కనుకుంట్ల వెంకన్న,స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షులు నిమ్మల విజయ శ్రీనివాస్, గ్రామ రైతు కోఆర్డినేటర్ బొమ్మిడి కృష్ణ రెడ్డి, మండల పార్టీ ప్రచార కార్యదర్శి మంచినీళ్ల నవీన్,దంతలపెల్లి జనార్దన్, పాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్లు చింతల భాస్కర్, దుంపల సమ్మయ్య, ధరవత్ భీమా, వేముల రఘు, రిటైర్డ్ ఎం ఈ ఓ చిలుక మల్లేశం, జాటోత్ శ్రీనివాస్.నిమ్మల నివాస్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి కూతురు అనుదీప్, ఏడునూరి లక్ష్మయ్య, కోణం రమేష్, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మైలపాక అనిల్, చెరుకు నవీన్, చిలుక యాకన్న, చిలుక పవన్.తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణమోత్సవాన్ని ప్రత్యక్షంగా తిలకిస్తే పుణ్య ఫలాలు లభిస్తాయి

**• మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ • ఎక్లాస్ ఖాన్ పేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం**

**• స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు**





**తొలి అక్షరం/కేశంపేట, ఏప్రిల్14:** కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ప్రత్యక్షంగా తిలకిస్తే పుణ్య ఫలాలు లభిస్తాయని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. సోమవారం కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమవారం దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో ఆయన ప్రత్యక్షంగా పాల్గొని పూజలు చేసిన అనంతరం మాట్లాడారు. స్వామివారి కల్యాణ మహోత్సవం స్వామివారి ప్రేమను, వైభవాన్ని, ధర్మాన్ని, ప్రతిబింబించే దైవిక కార్యక్రమమని అభిప్రాయపడ్డారు. శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి భూదేవిలా కళ్యాణ మహోత్సవం వైకుంఠంలో జరిగిన దివ్య వివాహాన్ని స్మరించుకుంటూ భూలోకంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని భక్తులు జరుపుకుంటారని తెలిపారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని ప్రత్యక్షంగా తిలకించడంతోపాటు భక్తులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొంటే సకల శుభాలు కలుగుతాయని, యువతి యువకులకు వివాహ గడియలు వస్తాయనే నానుడి ఉందని చెప్పారు. దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలను పొందారు. గత రెండు రోజులుగా దేవాలయ ప్రాంగణంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు కనుల విందుగా కొనసాగుతున్నాయని, గ్రామంలో సంపూర్ణ దైవిక వాతావరణం నెలకొందని గ్రామస్తులు తెలిపారు. ఈ ఉత్సవాలలో షాద్ నగర్ నియోజకవర్గంలోని పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జయహో అంబేద్కరా.. నీ కీర్తి విశ్వం ఉన్నంతవరకు..







**● ఘనంగా అంబేద్కర్ జయంతి. ● శ్రీరామగిరిలో అన్నదానం... ● అంబేద్కర్ సేవలను కొనియాడిన రాజకీయ ప్రముఖులు..**

**తొలి అక్షరం/నెల్లికుదురు, ఏప్రిల్ 14:** అంబేద్కర్ అందరివాడు ఆయన కీర్తి ప్రతిష్టలు విశ్వం ఉన్నంతవరకు వ్యాప్తి చెందయాని, పలువురు రాజకీయ సామాజిక, కుల సంఘాల ప్రతినిధులు అంబేద్కర్ సేవలను నెమరు వేసుకున్నారు. సోమవారం నెల్లికుదురు మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించు కుని శ్రీరామగిరిలో అన్నదాన కార్యక్రమం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల కేంద్రంలోని అంబేద్కర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ ప్రపంచ మేధావి అని రాసిన రాజ్యాంగం భారత ప్రజాస్వామ్య దేశంలో దిక్సూచిగా నిలిచిందని అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, ప్రముఖ కవి నలిగంటి శరత్ మాజీ, వైస్, ఎంపీపీ జెల్లా వెంకటేష్, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ గుట్టయ్య గౌడ్, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిమధన్ లాల్ ,మాల మహానాడు రాష్ట్ర నాయకులు దాసరి ప్రకాష్, బైండ్లసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిలకర యాదాద్రి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తూళ్ళ వెంకన్న, కడారి ఐలయ్య రజక సంఘం ప్రతినిధి వరిపల్లి పూర్ణచందర్ , మున్నూరు కాపు సంఘం ప్రతినిధి ఆకుతోట సతీష్ టిఆర్ఎస్ నాయకులు యాసంరమేష్, మద్ది రాజేష్, వివిధ రాజకీయ పార్టీల నేతలు ఆకుల జగ్గయ్య కుక్కల ఐలయ్య, మంద అశోక్ బాలాజీ నాయక్, శంకర్ నాయక్ దేవేందర్ నాయక్ సూర్య సందీప్ కొబ్బరి కుంట్ల మహేందర్ తిరుపతా చారి, బొడ్డు వీరస్వామి, మధుకర్. వేణు, పవన్ తదితరులు పాల్గొన్నారు. **-శ్రీరామగిరిలో మహా అన్నదానం..** నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమంను స్థానిక ఎస్సై చిర్రరమేష్ బాబు ప్రారంభించారు.స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ప్రశాంత్, పగిడిపల్లి రాములు, చంద అనిల్. రమేష్. బూర్గుల మోషే, ఉప్పలయ్య.కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ,గ్రామశాఖ అధ్యక్షులు బెల్లి,నరసయ్య తాజా మాజీ సర్పంచ్ దోనికని జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మహెూన్నత వ్యక్తి అంబేద్కర్ ఆయన జీవితం అందరికీ ఆదర్శం

**● ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**

**● తీగాపూర్‌లో ఘనంగా అంబేద్కర్ విగ్రహాని ఆవిష్కరించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**● అంబేద్కర్ విగ్రహ దాత మాజీ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్మోహన్ రెడ్డి**

**● హాజరైన కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి,ఎమ్మె సత్యనారాయణ, దేవేందర్ యాదవ్**




**తొలి అక్షరం/కొత్తూరు, ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గొప్ప సంఘ సంస్కర్త అని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని కొత్తూరు మండలంలోని తీగాపూర్ లో మైసిగళ్ల రమాదేవి రమేష్,అంబేద్కర్ యువజన సంఘాం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి,జగన్ మోహన్ రెడ్డి,ఎమ్మె సత్యనారాయణ, దేవేందర్ యాదవ్లతో కలిసి అంబేద్కర్ విగ్రహావిష్కరించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్మోహన్ రెడ్డి ఇప్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరిలో ఉన్నత చదువులు చదివేలా చైతన్యం కలిగించారన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చీర మల్లయ్య,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్,తీగాపూర్ మాజీ సర్పంచ్,మెండే నర్సింహా యాదవ్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్,గంగోళ్ళ హరినాథ్ రెడ్డి,మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య,మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్,మధుసూదన్ రావు, బీసీ మహిళ నాయకురాలు వరలక్ష్మి,శివా చారి అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ చిర్రా అనిల్,వైస్ ప్రెసిడెంట్ మైసిగళ్ల పవన్ కుమార్,కర్రోళ్ల లక్ష్మయ్య, యువ నాయకుడు, రవి,తుప్పుడు నరసయ్య, ఏఎన్ఎం అంజమ్మ, వేణు,చీర ప్రభాకర్, పబ్బే జనార్ధన్, మాచగల నర్సిమా, గోవర్ధన్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గొప్ప సామాజిక సంస్కర్త, రాజనీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**● మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ● ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ● బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ● నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు**

**తొలి అక్షరం/కేశంపేట్,ఏప్రిల్ 14:** భారతదేశ గొప్ప సామాజిక సంస్కర్త, రాజనీతజ్ఞుడు, ఆర్థిక వేత, భారత రాజ్యాంగ నిర్మాత, స్వతంత్ర భారతదేశపు తొలి చట్ట మంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన జీవన విధానం నేటితరం నాయకులకు ఆదర్శనీయమని మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతినీ పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. మధ్యప్రదేశ్ లోని మౌ అనే గ్రామంలో సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయన కొలంబియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించి దేశ రాజ్యాంగాన్ని లిఖించే స్థాయికి ఎదిగారని చెప్పారు. శిక్షణ పొందండి- సంఘటితం కండి, మనమందరం సమానమే- సమాన హక్కులు ఉండాలి అనే నినాదాలతో దళిత బహుజన జాతిని జాగృతం చేసి, అన్ని రంగాలలో రాణించే విధంగా చైతన్య పరిచ్చారని అభిప్రాయపడ్డారు. ఆయన రచించిన రాజ్యాంగమే దేశానికి దిక్సూచి అయిందని, రాజ్యాంగ ఫలాలను దళిత బహుజనులు అనుభవించినప్పుడే ఆయన ఆశయ సాధనకు నిజమైన ఫలితం దక్కుతుందని అన్నారు. ఆయన అనుసరించిన విధానం, ఎదిగిన తీరు మనందరికీ ఆదర్శనీయమని, అన్ని వర్గాల ప్రజలు ఆయన సూచించిన మార్గంలో పయనించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనది

**● తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో,తొర్రూరు ప్రతినిధి సాంబ పస్తం**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి(సాంబ), ఏప్రిల్14:** భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో, తొర్రూరు ప్రతినిధి సాంబ పస్తం అన్నారు.వరంగల్ కార్పొరేషన్ మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి పస్తం సాంబ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారత సమాజాన్ని నిరంతరం నడిపిస్తున్న మహాశక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు.





## ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**తొలి అక్షరం/కోరుట్ల ఏప్రిల్ 14:** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి ఎస్సీ ఎస్టీ, కోరుట్ల నియోజకవర్గం జేఏసీ ఆధ్వర్యం లో మెట్ పల్లి లో ఘనంగా జయంతి వే డుకలు నిర్వహించడం జరిగింది అధ్యక్షులు బర్ల సాయన్న, బడే లక్ష్మణ్ ఉపాధ్యక్షులు,బాల్క శంకర్ రావు ఉపాధ్య క్షులు, మేకల హన్మాండ్లు జనరల్ సెక్రెటరీ చంద్రయ్య, సురేందర్, బర్ల ప్రదీప్, కురుమ దేవయ్య, ఎస్సీ, ఎస్టి ,స భ్యులు పాల్గొన్నారు.

## సామాజిక సమాప్తం కోసం పాటుపడిన మహానీయుడు అంబేద్కర్: ఎమ్మెల్యే



**తొలి అక్షరం/గోదావరిఖని: ఎప్రిల్14:** ఆర్జీ1 సింగరేణి జిఎం ఆఫీస్ సమీపంలో సింగరేణి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మన భారత రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా, సామాజిక సమానత్వం, దళిత హక్కుల పరిరక్షణ కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని అన్నారు. ఆయన ఆశయాల బాటలో ప్రతి ఒక్కరు నడవాలని ఈ సమాజాన్ని అన్ని వర్గాల అభివృద్ధికి తోడ్పడేలా మార్పులు తీసుకురావాలని అన్నారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పుష్పార్చన చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిఎం, అధికారులు, నాయకులు పాల్గోన్నారు.

## స్వేచ్ఛ,స్వాతంత్రాన్ని అందించిన గొప్ప నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**- పిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్**



**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి, బోడుప్పల్, ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగాన్ని రచించి బడుగు,బలహీన వర్గాలకు స్వేచ్ఛ,స్వాతంత్రాన్ని అందించిన గొప్ప నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని బోడుప్పల్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ కార్యక్రమం లో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**- మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన**

**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి,ఏప్రిల్ 14** గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. 45 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి ఉప్పల్ డిపో ఎదురుగా గల మెట్రో ఫుట్ వేర్ వద్ద పడి ఉండగా వెంటనే అతడిని 108 అంబులెన్సు ద్వారా గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తుపడితే మేడిపల్లి పోలీసుస్టేషన్‌లోసంప్రదించగలరని సీఐ గోవింద రెడ్డి తెలిపారు.

